

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | బుధవారం 29 నవంబర్ 2023 | www.navatelangana.com

స్వేచ్ఛగా ఓటు వేయండి

- ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

2లో...



బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలే

నిరుద్యోగంలో టాప్ 2


- మా కంటే ఎక్కువ ఉద్యోగాలిచ్చినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- నిరూపించకుంటే రాహుల్‌గాంధీ రాజకీయాలను వదిలేస్తారా.? : ఎమ్మెల్సీ కవిత



వార్త మెయిన్ పేజీలో...

ప్రచారం పరిసమాప్తం..
పంపకాలు షురూ

- చీరలు, గిఫ్టు బాక్సులు, నగదు పంపిణీ
- గంపగుత్తగా ఓట్లు పడేలా కులసంఘాలతో బేరాలు
- మహిళా ఓట్ల కోసం డ్వాక్రా సంఘాల వైపు చూపు
- వైన్స్‌లు బంద్.. పంపకానికి ఏర్పాట్లు పూర్తి



వివరాలు 2లో...

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్


ఎన్నికల సరళిలో ప్రచార ఘట్ట ముగిసింది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు సౌండ్‌బాక్సులు మూగబోయాయి. అయితే చివరి రోజు అభ్యర్థులు పెద్దఎత్తున ప్రచారం చేపట్టారు. జనసమీకరణతో ర్యాలీలు, బైక్ ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించారు. ప్రచార రథాలు సైతం గల్లీగల్లీలను చుట్టి వచ్చాయి. ప్రచారం ముగియడంతో పలువురు అభ్యర్థులు ప్రలోభాలపై దృష్టిసారించారు. గంపగుత్తగా ఓట్లు పడేలా కుల సంఘాలను, కాలనీలను, అపార్ట్‌మెంట్ కమిటీలను మచ్చిక చేసుకుని.. ఎంతోకొంత ముట్టజెబుతున్నారు. మహిళా ఓట్లు కీలకంగా మారగా.. పలు డ్వాక్రా సంఘాలతో సంప్రదింపులు చేపడుతున్నారు.

నగరంలో వడగండ్లు

- ఈదురుగాలులతో భారీ వర్షం



బోర్గాం వద్ద దారి మళ్లింపు



కుప్పలుగా పడ్డ రాళ్లు

నవతెలంగాణ-నిజామాబాద్

నిజామాబాద్ నగరాన్ని వడగండ్ల వర్షం ముంచెత్తింది. మంగళవారం సాయంత్రం వేళ ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన రాళ్లవర్షం కురిసింది. ఏకధాటిగా సుమారు 15 నిమిషాల పాటు భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా.. ఇండ్లల్లోకి నీరు వచ్చి చేరింది. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల చెట్లు నేలకూలడంతో హైటెన్షన్ వైర్‌లు దెబ్బతిన్నాయి. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా విద్యుత్‌శాఖ.. కరెంట్ సరఫరాను నిలిపివేసింది.

బోర్గాంలో చెట్లు, విద్యుత్‌స్తంభాలు నేలకూలాయి. మాదవనగర్ సాయిబాబా ఆలయం వద్ద బ్రిడ్జి పనులు జరుగుతున్న చోట పూర్తి బురదమయంగా మారింది. 15 నిమిషాల భారీ వర్షం నగరంలో ఒక్కసారిగా అల్లకల్లోలంగా మార్చింది.

భూములు గుంజుకునేందుకే కేసీఆర్ పోటీ

- ఎన్నికలుంటేనే ఊరు గుర్తుకొచ్చిందా..?
- గల్ఫ్ కార్మికుల గోడు పట్టలే
- కార్నర్ మీటింగ్, రోడ్ షోలో రేవంత్‌రెడ్డి



మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-దోమకొండ/కామారెడ్డి

సీఎం కేసీఆర్ సొంత ఊరు బిబిపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామమని చెప్తూ కామారెడ్డి నియోజకవర్గం వర్గంలో సీఎం కెసిఆర్ పోటీ చేస్తున్నారని, 40 ఏండ్ల నుంచి గుర్తుకు రాని సొంత ఊరు ఎన్నికలు రాగానే గుర్తు చేస్తు ఓట్లు రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. భూములు గుంజుకునేందుకే కేసీఆర్ పోటీ చేస్తున్నారని మరోసారి పునరుద్ఘాటించారు. మంగళవారం బీబీపేట్, దోమకొండ మండలాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్‌షో నిర్వహంచారు. కామారెడ్డి నియోజకవర్గంలో అత్యధికంగా గల్ఫ్ కార్మికులు, బీడీ కార్మికులు ఉన్నట్టు సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో చెప్పారని, మిగతా 2లో...

కామారెడ్డి భూముల్లో లంకె బిందెలు ఉన్నాయా..?

- భూములు గుంజుకుంటామంటూ ప్రతిపక్షాల దుష్ప్రచారం
- కేసీఆర్ ఇక్కడి నుంచి సీఎం అయితే రూపురేఖలు మారుతాయ్ : రోడ్ షోలో మంత్రి కేటీఆర్



వార్త మెయిన్ పేజీలో...

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి భూముల్లో దోచుకోవడానికి ఏమైనా లంకె బిందెలు ఉన్నాయా అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ప్రతిసారి కేసీఆర్ భూములు దోచుకోవడానికి కామారెడ్డికి వస్తున్నారని చెప్తున్నారని, దోచుకోవాల్సిన అవసరం ఏముందన్నారు. కామారెడ్డి పట్టణంలో మంగళవారం నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 30 న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా పరిధిలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తో కలిసి కలెక్టర్ పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటరు కార్డు లేకపోయినా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు. ఈ నెల 30 వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటి చెప్పాలని సూచించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకించి ఇదివరకటి ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందన్నారు.

ఐటీ, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల దాడులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐటీ, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారుల దాడులు కలకలం రేపాయి. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఆఫీసులో ఎన్నికల అధికారులు, ఐటి, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సుమారు రెండు గంటలుగా సోదాలు కొనసాగాయి. ఓటర్లకు పంచేందుకు కార్యాలయంలో భారీగా నగదు దాచారన్న అనుమానంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పోలీసుల తనిఖీలో 58 లక్షల వరకు లభ్యమైనట్టుగా ప్రచారం సాగుతోంది. నగదు పూర్తి ఎంత అనే వివరాలు మాత్రం ఇంకా తెలియలేదు. అయితే కాంగ్రెస్ నేత గూడెం శ్రీనివాస్ రెడ్డికి కంకర క్రషింగ్ మిషన్ ఉంది. దానికి సంబంధించిన డబ్బులు ఏమైనా కార్యాలయంలో ఉంచారా? లేక పార్టీకి సంబంధించిన డబ్బును ఉంచారా? అనే విషయాలపై అధికారులు విచారణ చేపడుతున్నట్టుగా తెలుస్తోంది.

మున్సిపల్ వైస్ చైర్మన్ ఇంట్లో అర్ధరాత్రి హైడ్రామా

అయితే గత అర్ధరాత్రి కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో పోలీసులు భారీగా చేరుకుని తనిఖీలు చేపట్టారు. వైస్ చైర్మన్ నివాసంలో డబ్బులు దాచారన్న అనుమానంతో పోలీసులు తనిఖీలు చేపట్టగా పోలీసులకు నగదు లభించలేదు. అయితే మహిళా పోలీసులు లేకుండా మహిళనైన తన ఇంట్లో అర్ధరాత్రి తనిఖీలు చేపట్టడం పట్ల వైస్ చైర్మన్ ఇందుప్రియ పోలీసులను ప్రశ్నించారు. ఇటీవల వైస్ చైర్మన్ దంపతులు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకులే టార్గెట్‌గా తనిఖీలు చేపడుతున్నారని ఆ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

శాంతియుత పోలింగ్‌కు భారీ బందోబస్తు

- అమల్లోకి 144 సెక్షన్
- నిబంధనలు పాటించాలి : సీపీ కల్మేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ విధించిన నియమ నిబంధనలను ప్రజలు పాటించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 6 నియోజకవర్గాలకు గాను మొత్తం 1423 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి 3500 మంది పోలీసు సిబ్బంది, 1200 మంది కేంద్ర బలగాలు బందోబస్తులో ఉన్నట్టు తెలిపారు. 250 పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 4వ తేదీన ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

ప్రచారం పరిసమాప్తం.. పంపకాలు షురూ



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ప్రచారాలు హోరెత్తాయి. నామినేషన్‌ల ప్రక్రియ ముగిసిన 15వ తేదీ నుంచి అన్ని పార్టీలు పెద్దఎత్తున ప్రచారం చేపట్టాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల మధ్య పోరు హోరాహోరీగా సాగింది. అభ్యర్థులు ఎవరికి వారు పోటాపోటీగా ప్రచారం చేపట్టారు. ప్రధానంగా చేరికలపై దృష్టిసారించి ఆయా పార్టీల్లోని ముఖ్య అనుచరులను ఇతర పార్టీల్లో చేర్చుకుంటూ వచ్చాయి. అయితే మంగళవారం సాయంత్రం ఐదు గంటలతో ప్రచారం ముగిసింది. దీంతో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. లౌడ్‌స్పీకర్‌లు, డీజే బాక్సులతో ప్రచారం హోరెత్తగా.. అన్ని మూగబోవడంతో ఎక్కడికక్కడ ప్రశాంత వాతావరణం నెలకొంది.

ప్రలోభాలకు వేళాయే..

ప్రచారం ముగియడంతో ప్రలోభాలపై ప్రధానంగా పలువురు అభ్యర్థులు దృష్టిసారించారు. గంపగుత్తగా ఓట్లు పడేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే కుల సంఘాలకు ముట్టజెప్పారు. కులసంఘాలకు ముట్టజెప్పిన నగదులో.. సభ్యులకు ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున అందినట్టు సమా చారం. అయితే పలు సంఘాల.. తమ భవన నిర్మాణానికి ఆ డబ్బులను వినియోగిస్తుండగా.. మరికొన్ని చోట్ల నేరుగా సభ్యులకు అందజేస్తున్నారు. ప్రస్తుతం కాలనీ అసోసియేషన్‌లు, అపార్ట్‌మెంట్ కమిటీలను, డ్వాక్రా సంఘాలను టార్గెట్ చేసుకున్నారు. ఆయా కమిటీల్లో ఉన్న సభ్యులందరికీ కలిపి కొంత మొత్తంగా మాట్లాడుకొని ముట్టజెప్తున్నారు. డబ్బులు తీసుకున్నవారందరితో ఓట్లు వేయించేలా వారిలోనే ఒకరికి ప్రధానంగా బాధ్యతలు అప్పగిస్తున్నారు. పలు చోట్ల కులసంఘాల నుంచి డబ్బులు ఇది వరకే ఓటర్లకు చేరాయి. డబ్బులతో పాటు చీరలు, గిఫ్టుబాక్సులు ఇస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

వైన్స్‌లు బంద్.. మద్యం పంపిణీకి సర్వం సిద్ధం

ప్రచారంతో పాటు మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి వైన్స్‌లు సైతం బంద్ అయ్యాయి. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 29, 30వ తేదీల్లో సైతం మద్యం దుకాణాలు బంద్ పాటించనున్నాయి. అయితే ఇంటింటికీ మద్యం పంపిణీకి ఏర్పాట్లు మాత్రం ముందే చేసుకున్నట్టు సమాచారం. పలు చోట్ల ఇంటింటికీ నగదుతో పాటు క్వార్టర్ బాటిల్, యువజన సంఘాలకు బీర్‌లు అందుతున్నట్టు సమాచారం. రాత్రి వేళల్లో గుట్టు సప్పుడు కాకుండా పంపకాలు జోరుగా సాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్న ఏరియాల్లో పంపకాలు మరింత పెంచుతున్నారు. ఒక్క ఓటు కూడా తప్పిపోకుండా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

సంతలో పశువులను కొన్నట్టు ప్రజాప్రతినిధుల కొనుగోలు

- బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి

సంతలో పశువులను కొనుగోలు చేసినట్టు, ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ ఎల్లారెడ్డి అభ్యర్థి మదన్ మోహన్ రావు కొనుగోలు చేస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో మంగళవారం ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ... ఓటు కత్తి కంటే పదునైనదని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు వల్లనే, ప్రతి ఒక్కరు ఇంటింటికి వస్తున్నారని, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకొని తమ కుటుంబాలను బాగుపరచుకోవాలని, మోసపోయి గోసపడవద్దని సూచించారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ హయాంలో లోవోల్టేజ్ తో మోటార్లు ఖాళీ, రాత్రుల్లో పాము కాటు, కరెంటు షాక్ లతో రైతులు చనిపోయి గోసపడ్డారని గుర్తు చేశారు. 24 గంటల కరెంటును రైతులకు ఉచితంగా, బీడీ కార్మికులకు, ఒంటరి మహి ళలకు బీడీ పింఛ న్లు, దేశంలో అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. 5 సంవత్సరాల్లో పలు అభివృద్ధి పనులను చేసుకున్నామని, మరో 5 సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తా నని, కారు గుర్తు కు ఓటు వేసి గెలిపిం చా ల ని ప్రజలను కోరారు. అవినీతిపై మదన్ మోహన్ రావు చేసిన ఆరోపణలకు, కాలభైరవ స్వామి లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఒక రూపాయి తీసుకోకుండా పార్టీ మారానని, అభివృద్ధి ధ్యేయంగా పనిచేశానని, ఎల్లారెడ్డి గడ్డ, ఉద్యమాలకు అడ్డా అని, మరోసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచార సమయం పూర్తి కావడంతో, ప్రచారాన్ని రామారెడ్డిలో ముగించారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచులు సంజీవ్, కందూరి బాలమణి లింబాద్రి, ఎంపిటిసి రజిత రాజేందర్ గౌడ్, నారాయణ రెడ్డి, బానురి నర్సారెడ్డి,పడిగల శ్రీనివాస్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాజాల సురేందర్

30న వేతనంతో కూడిన సెలవు

- ఓటర్లందరూ ఓటు వేయాలి
- కలెక్టర్ సూచన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసన సభకు ఈ నెల 30 న పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 న గురువారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించారని కలెక్టర్ తెలిపారు. . కాగా పోలింగ్ కేంద్రాలుగా, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా ఎన్నికల నిర్వహణలో భాగంగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 29న కూడా సెలవు దినంగా ప్రకటిస్తూ స్థానికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

తప్పిదాలు లేకుండా తుది ఏర్పాట్లు

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- పోలీస్ కమిషనర్‌తో కలిసి కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తుది ఏర్పాట్లలో ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు సీఎస్ఐ కాలేజీలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను కలెక్టర్ మంగళవారం పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, ఇతర రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం సరిపడా సంఖ్యలో కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లేందుకు వీలుగా వాహనాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలోనే ఈ.వీ.ఎం ల పనితీరు గురించి ప్రయోగాత్మకంగా వివరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాలను అమర్చి, బందోబస్తు సిబ్బందితో పాటు అభ్యర్థులు, వారి ఏజెంట్లకు కేటాయించే గదులలో మానిటర్లను అమర్చి నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్యర్థులు, ఏజెంట్లకు రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు డీసీపీ జయరాం, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

భూములు గుంజుకునేందుకే కేసీఆర్ పోటీ

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరిని ఆదుకోలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటై 9 ఏండ్లు అయినా గల్ఫ్ కార్మికుల వలసలు ఆపలేదని అన్నారు. రాష్ట్రంలోని బీడీ కార్మికులకు కటాఫ్ తేదీ పెట్టడంతో ఎంతో మంది మహిళలకు పింఛన్ అందడంలేదన్నరు.

సీఎం కెసిఆర్ నియోజకవర్గం అయినా గజ్వేల్ లో అభివృద్ధి జరగలేదని, సీఎం కెసిఆర్ మళ్ళీ గెలిచినా, ఓడినా పామౌజ్ లో ఉంటారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తామన్నారు. రెండు లక్షల ఉద్యోగలు భర్తీ చేస్తామని, బీడీ కార్మికులకు 4 వేలు పింఛన్, 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందజేస్తామని తెలిపారు. మహిళాలకు ఆర్టీసీ ఉచిత బస్సు రవాణా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాయ్య గారి వేణుగోపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు రమేష్,నాయకులు పాల్గొన్నారు.

బాజిరెడ్డిని గెలిపించండి

- మహిళల ఇంటింటికి ప్రచారం



ప్రచారం చేస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ బీఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని మంగళవారం ఇందల్‌వాయి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచారం చేశారు. జడ్పీ టీసి సుమన రవిరెడ్డి, మాజీ సర్పంచ్ చిలువేరి లావణ్య దాస్, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు పులి వసంత, సిర్నపల్లి ఎంపిటిసి కచ్చుకాయల అశ్విని శ్రీనివాస్ ఇంటింటికీ తిరు గుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఈసా రిప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశ పెట్టే పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించా రు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గత పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని పనులను పూర్తి చేసిన ట్లు తెలిపారు. కారు గుర్తుకే ఓటు వేసి రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో సర్పం చులు ఎంపిటిసిలు ముచ్చ నర్సవ్వ, దగ్గి తుల శవ్వ, కస్తూరి పేర్ల లక్ష్మి, పేర్ల శారద పిండి న ర్సవ్వ, పందేన బాలమణి, పెందేన భాగీరథి, బొడ్డు రామవ్వ డీకొండ జయ, బొడ్డు లక్ష్మి, మ ంగలి కళావతి, లలిత, సుమలత పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు మండవ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం డిచ్ పల్లి మండలం లోని ధర్మారం (బి) లోని మండవ స్వగ్రామంలో అయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చినా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, దానిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు క్లారిటీ స్కీములను తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. నిజామాబాద్ రూరల్, బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల పక్షాన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని, ఎక్కడ చూసినా ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. మహిళలు, ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి ప్రచార సభల్లో భారీ ఎత్తున పాల్గొనడం గెలుపునకు సంకేతం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తుందని విశ్వాసం ఉందన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రజలను పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు డిచ్పల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా మండవ వెంకటేశ్వరరావు ను కలిశారు.



మాట్లాడుతున్న మండవ వెంకటేశ్వర్‌రావు

ఆయుర్వేదంలో మంచి మందులు

కేస్‌పల్లిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని ఆయుర్వేద వైద్యురాలు లలిత మంగళవారం అన్నారు. మండలంలోని కేశ్ పల్లి గ్రామంలో గ్రామపంచాయతీలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పడకల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యారాలు మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాలకు, రక్త పోటు, మధుమేహం, కీళ్ల నొప్పులు, స్త్రీల రుతుక్రమానికి సంబంధించిన వ్యాధులకు, చర్మ రోగాలకు, అజీర్ణం, పక్షవాతం, జ్వరాలు, దగ్గు, జలుబు వంటి రోగాలకు ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని వివరించారు. రోగులకు చికిత్స చేసి మందులు ఉచితంగా అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదాం మహేశ్వర్, ఎంపిటీసి గంగాధర్, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఫార్మసిస్టు వరలక్ష్మి, ఏఎన్ఎం సుజాత, ఎస్ ఎన్ ఓ మహేందర్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ



కుర్చిలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని రామ్ మందిర్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు రోటరీ క్లబ్ అధ్యక్షులు పట్వారి గోపికృష్ణ మంగళవారం కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా గోపి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారీ తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ, రోటరీ సభ్యులు గోనే దామోదర్, రాస ఆనంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ,కవిత, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ఓటు గురించి తెలుసుకుందాం..

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఓటులో చాలా రకాలు ఉన్నాయి. వాటి గురించి ఒకసారి తెలుసుకుందాం. టెండర్ ఓటు, సర్వీస్ ఓటు, చాలెంజ్ ఓటు, టీడీపీ ఓటు, టేస్ట్, నాట్ టు ఓటు. వీటి గురించి ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

టెండర్ ఓటు

ఎవరైనా వ్యక్తి ఓటు వేయడానికి వచ్చినప్పుడు ఆయన ఓటు ఇంతకుముందే మరొకరు వేసినట్లయితే ప్రిసైడింగ్ అధికారి ఆయనకు బ్యాలెట్ ఓటు ఇచ్చి వేయించాలి. దీన్ని టెండర్ ఓటుగా పిలుస్తారు. ఈ సమాచారాన్ని ఫారం-17బీలో నమోదు చేయాలి.

సర్వీస్ ఓటు

ఎవరైనా సర్వీసు ఓటర్లు తమకు సంబంధించిన వ్యక్తుల ద్వారా ఓటు వేయడానికి ఎన్నికల అధికారుల ద్వారా ముందస్తు అనుమతి తీసుకుంటే వారి పేర్లు క్లాసిఫైడ్ సర్వీస్ ఓటరు లిస్ట్‌లో ఉంటుంది. అలాంటి వ్యక్తి ఓటు వేయడానికి వస్తే జాబితాలో చూసుకుని సాధారణ ఓటరు మాదిరి ఆయనకు ఓటు హక్కు కల్పిస్తారు.

చాలెంజ్ ఓటు

ఓటరు ఎవరైనా ఓటు వేయడానికి వచ్చినప్పుడు ఎన్నికల ఏజెంట్లు ఆ ఓటరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తే సంబంధిత ఎన్నికల అధికారి ఫిర్యాదు చేసిన వ్యక్తి నుంచి రూ.2 రుసుం తీసుకుని రసీదు ఇస్తారు. వచ్చిన ఓటరు నిజమైనవారా.. కాదా.. అని విచారిస్తారు. నిజమైన వారని తేలితే ఆయనకు ఓటు హక్కు కల్పించి రూ.2 రుసుంను జప్తు చేస్తారు. ఆయన నిజమైన వారు కాదని తేలితే ఓటరు నుంచి రూ.2 తీసుకుని ఏజెంట్‌కు అందించి ఓటు వేసేందుకు అనర్హుడిగా ప్రకటిస్తారు.

ఈడీసీ ఓటు

ఎన్నికల సిబ్బంది ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ (ఈడీసీ) కలిగి ఉంటే ఆయన వివరాలు మార్క్‌డ్ కాపీలో చివర నమోదు చేస్తారు. సాధారణ ఓటరు మాదిరి ఓటింగ్ సౌకర్యం కల్పిస్తారు.

టెస్ట్

ఓటరు ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి ఓటు వేసిన తర్వాత వీవీప్యాట్ నుంచి వచ్చే స్లిప్‌లో తాను ఓటు వేసిన వ్యక్తికి పడలేదని తెలిపితే రాత పూర్వకంగా ఫిర్యాదు తీసుకుంటారు. ఆయనకు మరోసారి బ్యాలెట్ ఇస్తారు. ఓటు వేసేందుకు మరోసారి వెళ్లేటప్పుడు ఆయనతోపాటు పోలింగ్ ఏజెంట్‌ను తీసుకెళ్లి వారి సమక్షంలో ఓటు వేయిస్తారు. వేసిన ఓటుకు వచ్చిన స్లిపు తేడా ఉంటే ఆర్‌వోకు సమాచారం ఇచ్చి ఓటింగ్ ప్రక్రియ నిలిపివేస్తారు. వేసిన ఓటుకు వీవీప్యాట్‌లో వచ్చిన స్లిప్‌కు తేడా లేకుంటే ఆ సమాచారాన్ని 17 సీలో నమోదు చేయడంతోపాటు ఏ అభ్యర్థికి ఓటు రికార్డు చేశారనే విషయాన్ని స్పష్టంగా రాస్తారు.

నాట్ టు ఓటు

ఒక వ్యక్తి పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించి బ్యాలెట్ ఇచ్చిన తర్వాత ఓటు వేయనని అంటే అతని కోరిక మేరకు పీవో ఆయనకు బయటకు పంపిస్తారు. నాట్-టు-ఓటు అని రాసి ఆ ఓటును వేరే ఓటరుకు ఇస్తారు.

లిల్లీపుట్ పాఠశాలలో మాక్ పోలింగ్



పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో మంగళవారం ఓటర్ల అవగాహన కల్పించేందుకు పోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఓటింగ్‌లో విజేతలుగా నిలిచిన వారిని హెడ్ గర్ల్‌గా శివ మాధురి, హెడ్ బాయ్ హనిష్ విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన వారికి పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపల్ దాస్ అభినందించి సన్మానించారు. కరెస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ ఓటు విలువను విద్యార్థులకు వివరించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

16 కాటన్ల బీర్ సీసాలు పట్టివేత

నవతెలంగాణ-భీంగల్

భీంగల్ మున్సిపల్ పట్టణంలో ఎక్సైజ్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 16 కాటన్ల బీర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారి వేణుమాధవ్ తెలిపారు. ఎన్నికల ప్రత్యేక టీం మంగళవారం తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టణ కేంద్రానికి చెందిన సున్నపు ఓంకార్, రామోజీ భూమేష్‌కు చెందిన వాహనంలో బీరు బాటిళ్లను తరలిస్తుండగా పట్టుబడ్డాయని, వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ రవీందర్, ఎక్సైజ్ సీఐ, వేణుమాధవ్, హెడ్ కానిస్టేబుల్ ఫయాజ్, కానిస్టేబుల్ దత్తాత్రి ఉన్నారు



పట్టుకున్న మద్యం కాటన్లు

జ్వరాలు రాకుండా చూడండి

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్



మాట్లాడుతున్న మలేరియా అధికారి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

గ్రామాల్లో జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి తుకారం రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని చౌట్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏఎన్ఎంలు, ఎంహెచ్ పిఎస్ లు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే ను నిర్వహించాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఎంహెచ్ పిఎస్ లు, ఆశ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ 100 గృహాలు సందర్శించి దోమ నిల్వలను నిర్మూలించాలన్నారు. తద్వారా డెంగ్యూ, మలేరియా, మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా దోమలను నిర్మూలిం చడం ద్వారా అన్ని రకాల జ్వరాలను నియం త్రించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆస్పత్రి వైద్యాధికారిణి డాక్టర్ సుప్రియ, సబ్ యూనిట్ అధికారి సాయి, ఆరోగ్య పర్యవే క్షణ అధికారి సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియ న్ పవన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

4వ తేదీ వరకు 144 సెక్షన్

- ప్రచార కార్యక్రమాలు నిషేధం : కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ నియమావళిని అనుసరిస్తూ జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నవంబర్ 28 మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృష్ట్యా జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసిసి, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కళ్యాణ మండపాలు, హోటళ్ళు, లాడ్జింగ్లు తనిఖీ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. నవంబర్ 28 సాయంత్రం ఐదు గంటల నుండి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రై డేగా ప్రకటించడం జరిగిందన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

- లీగల్ సెల్ కన్వీనర్ దాదన్న గారి మధుసూదన్ రావు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మళ్లీ ఒకసారి ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్ దాదాన్న గారి మధుసూదన్ రావు కోరారు. మంగళవారం నిజాంబాద్ నగరంలో ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎన్నడూ లేని అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ ద్వారా జరిగిందని, ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో కవిత రెడ్డి, ఎం.వరలక్ష్మి, నాగరాజు, సాయి ప్రసాద్, మానస, రజిత, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా ఉంటా

- అరు గ్యారంటీలపై మొదటి సంతకం
- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని గిరిజనులకు కొండంత అండగా ఉంటామని, ఇదే కాకుండా అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమానికి, అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తెలిపారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులందరు చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి తండా, రంజిత్ నాయక్ తండా, స్కూల్ తండా, గండి తండా, తిరంగాపేట్, మేగ్యా నాయక్ తండాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు మాయ మాటలు చెబుతున్నారని అన్నారు. అలాంటి వారి మాటలను నమ్మవద్దని, నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేసిందని, కల్వకుంట్ల కుటుంబమే ఉద్యోగాలు పొందారని, ఈ ఎన్నికల్లో సైతం ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నాలు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన అరు గ్యారంటీ పైన మొదటి



ప్రచారంలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి

సంతకం ఉంటుందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇయ్యని పరిస్థితి ఉందని, దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని, ఇండ్లులేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్ల అందజేస్తామని హామీ ఇచ్చారు. కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి గ్రామానికి ప్రొసెడింగ్ కాపీలు అందజేశారని, వాటికి నిధులు మంజూరు కాక పనులు జరగలేదన్నారు. అధికారంలోకి రాక ముందు ఎన్నో హామీలు ఇచ్చి పదేళ్లగా అమలు చేయలేదని తెలిపారు. రైతు రుణ మాఫీ, ఇతర హామీలు అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టో, డిక్లరేషన్‌లో ప్రకటించిన వాటన్నింటినీ అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఏపిసిసి కాంగ్రెస్ మహిళా పరిశీలకురాలు సయిద అబిద, మండల అధ్యక్షులు మొత్కూరి నవీన్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని, ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి చివరి ఎన్నికలని, ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. డిచ్‌పల్లి మండలంలోని దేవ్‌పల్లి, క్యాంప్, దేవ్ నగర్, ఒడ్డెర కాలనీ, అమత పూర్, గొల్లపల్లి, సిరికొండ మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అంతకు ముందు అయా గ్రామాల్లో బోనాలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నాగేశ్ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ విద్యా సాగర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, డిచ్‌పల్లి మండల అధ్యక్షులు అమతాపూర్ గంగాధర్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, నర్సారెడ్డి, డాక్టర్ శాదుల్లా, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్యాం సన్, డిసిసిబి డైరెక్టర్ న్యాస రాజేశ్వర్, ముక్కంగి ఎంపిటిసి నర్సయ్య పాల్గొన్నారు.

ఆరు పథకాలకు నేను గ్యారంటీ

- కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలోని నలంద స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంగళవారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్‌లో పక్కాగా గెలుస్తానని పట్టణ ప్రజలు చూపిస్తున్న అభిమానం చూస్తే నమ్మకం కలిగిందనిపి అన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా అని తెలిపారు. మూడో తారీఖు నాడు దండుపాలెం దోపిడి ముఠాతో రాష్ట్రం విముక్తి కాబోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని అన్నారు.

ఓటమి భయంతో మతం ముసుగులో కుట్ర చేయాలని చూస్తున్నారని, దాన్ని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఈ రెండు రోజులు సమన్వయంతో మెదిలి ప్రతి ఒక్కరితో ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని తెలిపారు. అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు



ప్రచారంలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

అందిస్తామని, దాంతోపాటు కొత్త పెన్షన్లు కూడా ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీస్తుంది దీంట్లో కెసిఆర్ కుటుంబం కొట్టుకపోవడం ఖాయం అని తెలిపారు.

డబ్బు, మద్యం వెదజల్లి ఓట్లు కొని అక్రమంగా ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న బీఆర్ఎస్ పార్టీ బోల్తా కొట్టడం పక్కా అని అన్నారు. రెండు రోజులు మద్యానికి డబ్బులకు లొంగితే రెండుతరాల పిల్లల భవిష్యత్తు అన్యకారంతం అవుతుందని, ఎలాంటి పొరపాటు చేయకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించి అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది సోనియా గాంధీ ప్రకటించిన ఆరుపథకాలకు నేను గ్యారెంటీ అని చెప్పారు.

నిజామాబాద్ పట్టణంలోని గంజ్, గోల్డ్ మార్కెట్లో పాదయాత్ర చేస్తూ వ్యాపారులను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ అందరి ని ఆప్యాయతతో పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి తమ సమస్యలు పరిష్కరించు కోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ కోరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ...వ్యాపారస్తులు ప్రతిరోజు పార్కింగ్ ట్రాఫిక్ సమస్యలతో వ్యాపారాన్ని సజావుగా జరుపుకో లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాపారస్తుల సమస్యలపై ఏరోజు కూడా ఎమ్మెల్యే దృష్టి సారించలేదని చెప్పారు. తనను గెలిపించాలని, పార్కింగ్, ఇతర సమస్యలన్నీ తీరుస్తానని తెలిపారు. ముక్కు పిండి ట్యాక్సు వసూలు చేస్తున్నారు గాని వసతులు కల్పించడం లేదని అన్నారు.

బీఆర్ఎస్ నాయకులు దోపిడి, కబ్జాలు, సెటిల్మెంట్లు తప్ప అభివృద్ధి విషయమే తెలియ ద టని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది మీ సమస్యలన్నీ తీరుస్తుందని తెలిపారు.

అభివృద్ధి చేశా.. ఆదరించండి

- మళ్లీ గెలిస్తే మరింత అభివృద్ధి
- రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ పదేళ్ల కాలంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మూడవసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తానని రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మంగళవారం మండలంలోని బర్దిపూర్, గొల్లపల్లి, నడిపల్లితండా గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ రూరల్ ఇన్చార్జి వి.గంగాధర్‌గౌడ్‌తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం కేసీఆర్‌ను మూడవసారి సిఎం చేయడానికి ప్రతిఒక్కరూ ముందుండాలని అన్నారు. తాను అక్రమాస్తులు కూడబెట్టినట్లు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆరోపణలు చేస్తున్న ఆ నాయకుడికే రెండింతల ఆస్తి ఉందన్నారు. ప్రజలకు ఏదో చెప్పి హీరో అవుదామని అనుకుంటే పొరపాటేనని, ఎన్నటికీ జీరోగానే ఉండిపోతారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దన్నారు. అర్హులైన బీడీ కార్మికులందరికి ఎన్నికల తర్వాత కటాఫ్ డేట్ ఎత్తివేసి పింఛన్లు అందజేస్తామన్నారు. రైతుబంధు ఎకరానికి 18 వేలు వంతులవారిగా ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి హిందూ ముస్లీం తేడా లేకుండా అన్ని వర్గాల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ మహిళలకు రూ. 2వేలు పింఛను ఇస్తుంటే అందులోనుంచి బీజేపీ రూ. 1200 లకు సిలిండర్ పేరిట తీసుకుంటుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 400 లకే సిలిండర్ అందజేస్తామన్నారు. కేసీఆర్ బీమా ద్వారా తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఇంటికి



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

రైతుబీమా తరహాలోనే రూ.5 లక్షలు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అసైన్డ్ భూములపై ఉండే ఆంక్షలను ఎత్తివేసి యజమాన్య హక్కులు కల్పిస్తామన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు సమకూరుస్తామన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా రూ.15 లక్షల ఉచిత వైద్య సదుపాయం అందజేస్తామన్నారు. అంతకు ముందు మహిళలు మంగళహారతులు, బోనాలు, చేపలవలతో ఘనస్వాగతం పలికారు. మధ్యాహ్నం డిచ్పల్లి స్టేషన్, నడిపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో దర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడారు. సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్లు నీరడి సుజన, గుడాల లింగం, ప్రమిల రాజేష్, ఎంపీటీసీలు ఉగ్రేర కృష్ణవేణి, దండుగుల సాయిలు జెడ్పిటీసీ దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, కోఆప్షన్ నయీం, పార్టీ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, నాయకులు నీరడి పద్మారావు, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణ, అమీర్, విఠల్, కలగర శ్రీనివాస్, పత్తి ఆనంద్, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు గెలిపించండి అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన సకల జనుల పోరాటం, బలిదానం మూలంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాత్ర వహించిన బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని కానీ కేసిఆర్ తెలంగాణ ప్రజాక్షేమం మరిచి కుటుంబ పాలనకు స్వేచ్ఛనిచ్చి ఆర్థిక అరాచకత్వానికి పాల్పడడం జరిగిందని అన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ ఉద్యమ ఆశలు నెరవేరలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కే ఈఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రానున్నదని కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఆరు పథకాలతో పాటు సంబంధవర్గాలకు చేయూతనిచ్చే మేనిఫెస్టో అమలు జరుగుతుందని, జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్, బోధన్, బాన్సు వాడ నియోజకవర్గంలో ఓటర్లు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించా ల్సిందిగా పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, ఓటర్లకు ప్రజలను కోరారు. ఈ ప్రెస్ మీట్లో సిపిఐ రాష్ట్ర నాయకులు కే.భూమయ్య, జిల్లా నాయకులు వై.ఓమయ్య, కే.రాజన్న, వై.రాజిరెడ్డి, రంజిత్ కుమార్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి ఓటువేసి ఆదరించాలి

- కోనాపూర్‌లో ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

మండలంలోని కోనాపూర్‌లో మంగళవా రం జెడ్పిటిసి సభ్యురాలు పేరుమండ్ల రాధా రాజాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి గ్రామంలో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రి ప్రశాంత్‌రెడ్డిని ఓటు వేసి ఆదరించాలన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు కోట్లాది రూపాయల నిధులు మంజూ రు చేసి పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడు జరగని విధంగా ఒక్కరోజే సుమారు 25 కోట్ల రూపాయల వివిధ పనులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపనలు చేసి గ్రామానికి నిధుల వరద పారించారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ప్రశాంత్ రెడ్డి ని గెలిపించడం ద్వారా గ్రామ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకుపోవచ్చు అన్నారు. ప్రతిపక్ష నాయకుల బూటకపు హామీలను నమ్మి, అభివృద్ధి చేస్తున్న వ్యక్తిని దూరం చేసుకోవద్దని ప్రజలను కోరారు. కోనాపూర్ గ్రామంలో ప్రశాంత్‌రెడ్డికి అత్యధిక మెజార్టీని ఇస్తామని ఈ సందర్భంగా ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రాజా గౌడ్, సర్పంచ్ దయ్య దేవయ్య, ఎంపీటీసీ సభ్యుడు లకావత్ గంగాధర్, ఉప సర్పంచ్ తీగల జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పక్షపార్టీల పట్ల అప్రమత్తంగా ఉండండి

- ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా

నిజామాబాద్ నగర ప్రజలు ప్రతిపక్ష పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి బీగాల గణేష్ గుప్తా ప్రజలకు సూచించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో శాంతియుత వాతావరణం చూడలేని కొన్ని పార్టీలు వాట్సాప్ లో సోషల్ మీడియాలో వదంతులు సృష్టిస్తున్నారని అన్నారు. ఒక వర్గం వారు ఇంకో వర్గం వారిపై దాడి చేశారని ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

ఎక్కడో జరిగిన సంఘటనలు మన ప్రాంతంలో జరిగాయని వీడియో లు, ఫొటోలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని అన్నారు. ప్రజల మనోభావాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అభివృద్ధి చేసిన పార్టీని గెలిపించాలని, మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కోసం,అభివృద్ధి లో నిజామాబాద్ నగరం మరింత ముందుకు వెళ్ళడానికి మరోసారి నన్ను ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,రెడ్కో చైర్మన్ ఎస్ ఏ అలీం ,ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్,సత్య ప్రకాష్,అబ్దుల్ కుద్దుస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిగాల గణేష్‌గుప్త నిజామాబాద్ నగరంలో మంగళవారం పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ బిగాల మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో తొమ్మిది ఏండ్లలో ఐటి హబ్, మినీ ట్యాంక్ బండ్, సమీకృత కలెక్టర్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, అండర్ గ్రౌండ్ డ్రైనేజి కట్టించామన్నారు. ఐటి హబ్‌లో ఉద్యోగాలిస్తే వాళ్లే మో ఉద్యోగాలు పోతాయ్ అంటున్నారని, ఎలాగైనా గెలవాలని కుల, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, రెచ్చగొట్టే ప్రసంగాలు, సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒక్కటై డ్రామాలు చేస్తున్నారని, గొడవలు సృష్టించి ఓట్లు దండుకోవలని చూస్తున్నారని, రెండు పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి రాగానే 400 రూ.లకే వంట గ్యాస్‌ని అందిస్తామని, అన్నపూర్ణ పథకం ద్వారా రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి సన్న బియ్యాన్ని ఇస్తామని, ప్రతి ఇంటికి ఉచితంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్లు, నిజామాబాద్ నగరం లో ప్రతి ఇంటికి 24 గంటలు మంచి నీరు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్,మాజీ మేయర్ ఆకుల సుజాత,సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి చందర్,సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం

పార్టీలను ఓడించాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

నవతెలంగాణ-ఆర్మూర్

బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి దేవారం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజ వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రశ్నించే వారిని అణగ తొక్కుతు అక్రమ దారుల్లో సంపాదిం చినవారే ఈ ఎన్నికలో పోటీ చేస్తూ మద్యం, ధనం మీడి య యాంత్రాంగాన్ని ప్రభావితం చేస్తున్నారని తెలిపారు. మోడీ, షా కార్పొరేట్లు ఆదానీ, అంబానీలకు దేశ వనరులను లక్షల కోట్లు అప్పనంగా అప్ప చెబుతున్నారని తెలిపారు.

పెట్రోల్, గ్యాస్ నిక్షేపాలు, ఓడరేవులు, రైల్వే, రోడ్డు మార్గాలను విమానయానం కీలకమైన ప్రభుత్వ రంగాలను కారుచౌకగా కార్పొరేట్ లకి అప్పాజెప్పారని పేర్కొన్నారు. ఏడానికి 2 కోట్ల ఉద్యోగాలు ఊసులేదని, విదేశీ బ్యాంకుల్లో మాగుతున్న నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి బ్యాంకులో 15లక్షలు వేస్తాము అని చెప్పి దేశప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారం ఉన్న కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షలను తుంగలోకి తొక్కి తన మాటల్లో గారడితో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, వాటి అమలుకోసం ఆందోళనలు చేస్తే అక్రమ కేసులు పెట్టి జైలులో వేశారని ప్రజలను భయభ్రాంతులు చేశారని ఆయన అన్నారు. కేజి టూ పీజి విద్య రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా తొమ్మిదినర సంవత్సరాలుగా విద్యార్థి, నిరు ఉద్యోగులను వంచించారని తెలిపారు. అందుకే బిజెపీ, బీఆర్ఎస్ , ఎంఐఎం ఫాసిస్టు నిరంకుశ మతోన్మాద విధానాలను తిరస్కరిస్తూ వారిని ఓడించాలని వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని గెలిపించాలని కోరారు.

ఆశీర్వదించండి.. సేవకు అంకితమవుతా

- ఆరువేల కోట్లతో బాల్కొండలో అభివృద్ధి, సంక్షేమం
- జనవరిలోనే కొత్త పింఛన్లు, గృహలక్ష్మీ ఇండ్లు మంజూరు చేయిస్తా
- రూ.20 కోట్లతో లింబాద్రి గుట్ట నర్సింహస్వామి గుడిని అభివృద్ధి చేస్తా
- హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతలకు స్టీల్ పైప్‌లైన్ వేయిస్తా
- మీడియాతో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ



బాల్కొండ నియోజకవర్గానికి తొమ్మిదిన్నరేండ్లుగా ఆరువేల కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించామని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బాల్కొండ బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం వేల్పూర్‌లోని బీఆరెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేసి తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. మళ్లీ మీ సేవలో ఐదేండ్లు అంకితమ వుతానన్నారు. గ్రామాల్లో అన్ని పనులు కూడా పూర్తి చేశామన్నారు. అన్ని కుల సంఘాల భవనాలకు, గుడులకు, మసీదులకు, చర్చిలకు నిధులు ఇచ్చామని గుర్తు చేశారు. 'ఇవన్నీ నేను ఇష్టపడి చేశాను. ఇంకా మిగిలిన కొంత మందికి పింఛన్లు, బియ్యం కార్డులు, గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు కట్టించుకునేందుకు ఎన్నికలు కాగానే జనవరిలో ఇప్పించుకునే ఏర్పాట్లు చేస్తాను' అని స్పష్టం చేశారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాగానే రెండు వేల రూపాయల పింఛన్ ఐదు వేలకు పెంచుతామని, పదివేల రూపాయల రైతుబంధును పదహారు వేలకు పెంచుతామని, రైతుబీమా తరహాలో భూమి లేని పేదలకు ఐదు లక్షల రూపాయల కేసీఆర్ బీమా అందిస్తామని, అర్హత గల ప్రతి మహిళకూ సౌభాగ్యలక్ష్మీ ద్వారా ప్రతినెలా మూడు వేల రూపాయలు అందిస్తామని, కంట్రోల్ దుకాణంలో దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని, ఆరోగ్య శ్రీ ద్వారా ట్రీట్‌మెంట్ ఖర్చును 15 లక్షల వరకు ప్రభుత్వమే భరిస్తుందని, గ్యాస్ సిలిండర్ కు 400 కే ఇప్పిస్తామని మాట ఇస్తున్నానన్నారు. మీ దయతో మళ్లీ గెలవగానే రాబోయే ఐదు సంవత్సరాల లో భీమ్‌గల్‌లోని లింబాద్రి గుట్టపైన నింబాచల లక్ష్మీనర్సింహస్వామి గుడిని రూ. 20 కోట్లతో అభివృద్ధి చేస్తానని, చౌట్ పల్లి హన్మంత్‌రెడ్డి లిఫ్టుకు ఉన్న సిమెంట్ పైప్ లైన్ మార్చి స్టీల్ పైప్ లైన్‌గా మారుస్తానని, వేల్పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయిస్తానని, పోచంపాడ్ ప్రాజెక్టులో అద్భుతమైన పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని, బాల్కొండ గ్రామ ప్రజలు కోరుకుంటే బాల్కొండను మున్సిపాలిటీగా మారుస్తానని మాటిస్తున్నానని అన్నారు. ఈవీఎంలో పై నుంచి మూడో నెంబర్‌లో తన పేరు, ఫోటో, కారు గుర్తు ఉంటుందని, పక్కనే ఉన్న బటన్‌ను నొక్కి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

న్యాయవాదుల సంక్షేమానికి

ప్రత్యేక చర్యలు చేపడతాం

- నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

తనకు మద్దతివ్వాలని పట్టణ న్యాయవాదులను నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ కోరారు. నిజామాబాద్ పట్టణంలోని ఓ హోటల్లో పట్టణ న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. .న్యాయవాదుల సంక్షేమానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో న్యాయ వాదులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే న్యాయవాదుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారుఈ ఎన్నికల్లో న్యాయవాదులు తనకు మద్దతు ప్రకటించడం హర్షనీయమని అన్నారు. న్యాయవాద వ్యవస్థను అన్ని విధాలుగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే కృషి చేస్తోందన్నారు. న్యాయవాదుల్లోని పేదలకు ఇల్లు ఇప్పించడంతోపాటు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు ఇప్పించి ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తామని, ఎవరైనా న్యాయవాదులు మరణిస్తే ప్రత్యేక ప్యాకేజీ ద్వారా వారి కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నం చేస్తామని అన్నారు. మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు అందరితో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయించాలని కోరారు.

ఓటు హక్కు ఉన్న హాస్టల్ విద్యార్థులకు

సెలవులు ఇచ్చి ఇంటికి పంపాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఓటు హక్కు కలిగి ఉన్న హాస్టల్ విద్యార్థులకు సెలవులు ఇచ్చి ఇంటికి పంపాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఎన్ఆర్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇంటర్, డిగ్రీ, గురుకులాల్లో కార్పొరేట్, జూనియర్ కాలేజ్ హాస్టల్స్ లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి కి సెలవులు ఇచ్చి ఇంటికి పంపే విధంగా కలెక్టర్, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్సీఓ లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు కలిగిన విద్యార్థులను ఇంటికి పంపటం లేదని కావున సంబంధిత జిల్లా అధికారులు విద్యార్థుల ఇంటికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు కలిగిన ప్రతి విద్యార్థి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు నిఖిల్, దేవిక,రవీందర్, ఆకాష్, హన్మాండ్లు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నమూనా బ్యాలెట్‌తో ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో బాల్కొండ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని నమూనా బ్యాలెట్‌తో ఇంటింటా ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రతీ ఇంటికి ప్రతీ గడపకు అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి వేముల ప్రశాంత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

తాగిన మైకంలో స్నేహితుడి హత్య

- పెద్దకొడప్‌గల్‌లో ఘటన

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



బస్వంత్ (ఫైల్)

ఇద్దరి స్నేహితుల మధ్య గొడవ హత్యకు దారితీసింది. ఈ ఘటన పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మెట్టుమీది బస్వంత్ (35), అదే గ్రామానికి చెందిన కారాడి సాయిలు ఇద్దరు స్నేహితులు. వీరిద్దరూ కలిసి మద్యం సేవించి తరచూ గొడవ పడుతుండేవారు. అయితే తాగిన మైకంలో కారాడి సాయిలు అనే యువకుడు తన స్నేహితుడైన మెట్టుమీది బస్వంత్‌ను హత్య చేసి నూతనంగా నిర్మిస్తున్న అతని సొంత ఇంటి వద్ద గల బాత్రూం సంపులో పడేశాడు. కాగా నానమ్మ పాపవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా బస్వంత్‌కు భార్య ఉండగా.. ఆమె గత కొన్ని నెలల క్రితం వదిలి వెల్లిపోయింది. వీరికి ఇద్దరు కూతుళ్లున్నారు.

అక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలి

- మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహ రెడ్డి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నరసింహారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు ఎలాంటి దస్తావేజులు లేకుండా ఇంటి నెంబర్లు అక్రమంగా కేటాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవి నరసింహ రెడ్డి అన్నారు. పట్టణ ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అసైన్మెంట్ ఖాళీ స్థలాలకు అక్రమంగా సుమారుగా 200 ఇంటి నెంబర్లు కేటాయించి వందల కోట్ల రూపాయలు స్కాంకు పాల్పడ్డారని, పట్టణంలోని తాజ్ గార్డెన్ దగ్గర, మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తిరుమల గార్డెన్ దగ్గర ఇలా 200 వరకు అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించారని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అండతో భూ అక్రమాలకు పాల్పడడం జరుగుతుందని, వెంటనే విచారణకు ఆదేశించి అక్రమ ఇంటి నెంబర్లు రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పాలెపు రాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు ధ్యాగ ఉదయ్, మందుల బాలు, దుగ్గి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రాయన్‌పల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం గ్రామానికి చెందిన రాజమల్లు (47) ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌ను ఢీ కొని మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన రాజమల్లు పని నిమిత్తం సదాశివనగర్ మండలంలోని ఉట్నూర్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదే సమయంలో ఇందల్‌వాయి టోల్ ప్లాజాకు చెందిన ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో రాహదారి మధ్యలో ఉన్న డివైడర్ల వద్ద చెట్లకు నీరు పడుతున్న సమయంలో ట్రాక్టర్ ట్యాంకర్ వెనుకనుంచి ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమచారం ఇచ్చిన వెంటనే ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలను సేకరించారు. టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రాజమల్లు మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర మార్చురీకి తరలించారు.

ప్రచార కార్యక్రమాలు నిషేధం

- ఎలక్షన్ కమిషన్ నియమావళిని పాటించాలి
- ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది
- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

కామారెడ్డి రాష్ట్ర శాసనసభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని ఎలక్షన్ కమిషన్ నియమావళిని అనుసరిస్తూ జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నవంబర్ 28 మంగళవారం సాయంత్రం 5:00 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృష్ట్యా జిల్లాయేతర వ్యక్తులు ఎవరు జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎంసిసి, పోలీస్ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హెూటళ్లు, లాడ్జింగ్లు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్‌పి యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడ కూడా ఐదు గురు కంటే ఎక్కువగా గుంపులుగా ఉండరాదు అన్నారు. నవంబర్ 28న సాయంత్రం ఐదు గంటల నుంచి ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రైడేగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్పీ సింధు శర్మ పాల్గొన్నారు.

ఇద్దరు సిబ్బందిలో ఒకరు మహిళ సిబ్బంది..

పోలింగ్ టీమ్‌లు, సూక్ష్మ పరిశీలకుల మూడవ విడత యాదృచ్చికరణ ఎన్నికల నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఎన్.ఐ.సి హాలులో సాధారణ పరిశీలకులు ఛిఫంగ్ ఆర్థర్ వర్చుయో, జగదీశ్ సమక్షంలో ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ ద్వారా యాదృచ్చికరణ చేసి ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు జాబితా అందజేశామన్నారు. ఒక్కో పోలింగ్ బృందంలో ఒక ప్రిసైడింగ్, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారని, అందులో ఒక మహిళ తప్పనిసరిగా ఉండేలా చూశామన్నారు. పోలింగ్ సిబ్బందికి, సూక్ష్మ పరిశీలకులకు ఆయా రిటర్నింగ్ అధికారులు బుధవారం పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఉత్తర్వులు అందజేస్తారన్నారు.

పోలింగ్ సిబ్బంది ఆ ఉత్తర్వుల మేరకు చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటీరియల్, ఈవీఎంలను సరిచూసుకుని ఆయా కేంద్రాలకు తరలి వెళ్లాలన్నారు. పోలింగ్ సిబ్బంది జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు తరలి వెళ్లేందుకు వీలుగా బుధవారం ఉదయం 6 గంటలకు బస్సులు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి రాజారామ్, రఘునందన్, ఎన్.సి.సి. ఫీల్డ్ ఇంజనీర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చలేదు

- కర్ణాటక రైతుల ఆరోపణ

నవతెలంగాణ-బోధన్



మాట్లాడుతున్న రైతులు

కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కర్ణాటక రాష్ట్రానికి చెందిన పలువురు సర్పంచులు, రైతులు పేర్కొన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు స్కీములలో ఐదింటిని సరిగా అమలు చేయడం లేదని అన్నారు. 200 యూనిట్ల ఉచితంగా కరెంటు ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్న కాంగ్రెస్ పార్టీ పలు నిబంధనలను విధించడంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కావడం లేదన్నారు. రూ.500లకే సిలిండర్ ఇస్తామని ప్రస్తుతం రూ.900లకు సిలిండర్ ఇస్తున్నారని అన్నారు. యువతకు 3000 రూపాయలు విద్యానిధి ఇస్తామని ఇవ్వడం లేదన్నారు. కావున కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేయవద్దని అన్నారు. సమావేశంలో కర్ణాటక సర్పంచులు పండరి రెడ్డి, గోవింద్, నందు పటేల్, సుందరరాజు, కృష్ణారెడ్డి, రామిరెడ్డి పటేల్, జీవన్, సాయిలు, సంజు కుమార్, బసిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

కుప్రియాల్‌లో కాంగ్రెస్ ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కుప్రియాల్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. డి.జె పాటలతో నృత్యాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రజలకు ఆరు గ్యారంటీల గురించి ఓటరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్వేష్‌గౌడ్, సాకలి సంగయ్య, రాజిరెడ్డి, సంజీవ్‌గౌడ్, సాయిలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు



మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

నవతెలంగాణ-కామారెడ్డి

వికలాంగులు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30వ తేది ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పోలింగ్ బూత్‌లలో దివ్యాంగుల సమాజం ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ఇచ్చిన హక్కు ఎవరు శాశించే దిక్కు ఉండదన్నారు. ఎన్నికల కమిషన్ దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని చెప్పారు. ఏ పార్టీ మనకు ఏం చేస్తుందనేది ఆయా పార్టీల మేనిఫెస్టో గుర్తించి ఓటు వేయాలన్నారు. మనకు పెన్షన్ బిక్ష కాదు – గౌరవ వేతనంగా గుర్తించే విధంగా మన తీర్పు ఉండాలన్నారు. కార్యక్రమంలో సబ్ కమిటీ చైర్మన్ పంగ ఈశ్వర్, డైరెక్టర్ గాడి నర్సింలు, కార్యవర్గ సభ్యుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులు, కల్లు దుకాణాలు బంద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా మద్య నిషేధ ఆబ్కారీ కార్యాలయం, నిజామాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం 5గంటలకు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మద్యం షాపులు, బార్లు, ఆర్మీ కాంటీన్, టూరిజం బార్‌కల్లు దుకాణాలు బంద్ చేసినట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి మంగళవారం తెలియజేశారు. అలాగే ఈ మద్యం దుకాణాలు తిరిగి 30.11.2023 పోలింగ్ ముగిసిన తరువాత జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం తెరుస్తారని తెలిపారు. నేడు, రేపు మద్యం అమ్మితే చట్ట ప్రకారంగా చర్యలుంటాయని వివరించారు.

గణేష్ గప్తాను గెలిపిద్దాం

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణం అభివృద్ధిలో మరింత దూసుకెళ్లాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గణేష్ గుప్తాను గెలిపించకుందామని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ గుప్తాకు మద్ధతుగా నిజామాబాద్ పట్టణంలో నిర్వహించిన భారీ రోడ్ షోలో కవిత పాల్గొని మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నిజామాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఐటీ హబ్ ఏర్పాటు చేసి అంతర్జాతీయ స్థాయి కంపెనీలను తీసుకొచ్చామని, దాంతో దాదాపు 1500 మందికి ఉపాధి లభిస్తోందని అన్నారు. భవిష్యత్తులో నిజామాబాద్‌కు మరిన్ని ఐటీ పరిశ్రమలు వస్తాయని తెలిపారు.

గంటకు ఐదుగురు చొప్పున

హింసకు గురవుతున్న మహిళలు..

● ఐయస్ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి గంటకు ఐదుగురు మహిళలు హింసకు, వేధింపులకు గురవుతున్నారని ఐయస్ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్ తెలిపారు. అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినం నవంబర్ 25 సందర్భంగా లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా 16 రోజులపాటు మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింస దుష్ప్రభావాల గురించి సమాజంలో అవగాహన పెంచడానికి సమాజంలో బాలికలపై, మహిళలపై జరుగుతున్న లైంగికదాడులు, వేధింపుల గురించి కుప్రియాల్ గ్రామ శివారులో గల మహాత్మా జ్యోతి బాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత రాజేందర్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలపై హింసను ఎదుర్కోవడానికి ఒక వ్యూహంగా నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలపై హింస ప్రపంచంలో అత్యంత విస్తృతమైన మానవ హక్కుల ఉల్లంఘనలలో ఒకటిగా మిగిలిపోయిందని, దాని చుట్టూ ఉన్న శిక్షార్హత, కళంకం, నిశ్శబ్దం, అవమానం కారణంగా, మహిళలు, బాలికలపై హింస బయటకు కనిపించడం లేదని తెలిపారు. బాలికల పట్ల, మహిళల పట్ల అనేకరకాలుగా సమాజంలో ప్రతీరోజు హింసలు జరుగుతున్నాయని వివరించారు. బాలికలు బయటకు వెళ్ళినప్పుడు నోటిమాటల ద్వారా, చూపుల ద్వారా వివిధ క్రియల వల్ల అనేక రకాలుగా వేధింపులకు హింసకు గురవుతున్నారని తెలిపారు. గృహంలో, అలాగే పనిచేసే ప్రదేశాలలో లింగ సమానత్వం వేధింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. మనమందరం కలిసి ముక్తకంఠంతో మహిళల పట్ల జరుగుతున్న హింసను వ్యతిరేకించాలన్నారు. బాలికలు, మహిళల పట్ల సమాజంలో పాఠశాలలో కళాశాలలో వేధింపులకు గురైతే షీ టీమ్ 8712686094 నెంబర్, పోలీస్ సిబ్బంది 100కి మహిళ హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కె.రాగిణి, సంస్థ ప్రతినిధులు జంగం మహేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఐయస్ఆర్‌డీ సంస్థ

ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందజేత



విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌లో రాగిజావను అందజేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఎం.నాగరాజ్ పేర్కొన్నారు. విద్యార్థులకు విరామ సమయంలో బ్రేక్ ఫాస్ట్ అందించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుంచి విద్యార్థులకు రాగిజావను అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌లో పలువురు గిరిజనుల చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న గిరిజనులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని రాంపల్లి తాండాకు చెందిన గిరిజనులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాల కప్పి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ కాసిఫ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. రాంపల్లి స్కూల్ తాండకు చెందిన దేవిసింగ్‌తో పాటు పలువురు గిరిజనులు గత మూడు రోజుల క్రితం అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాలుగో రోజు మంగళవారం తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్వచ్ఛందంగా కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రతిజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్లూరు గ్రామంలో పోలీస్ కవాతు



గ్రామంలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలోని మల్లూరు గ్రామంలో మంగళవారం పోలీస్ కవాతును నిర్వహించినట్టు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. నేటితో ప్రచారం ముగియడంతో ఎవరు కూడా సాయంత్రం 5 తర్వాత ప్రచారం చేయకూడదని ఆయన అన్నారు. అలాగే గుమిగూడి తిరగవద్దని ఆయన హెచ్చరించారు. శాంతి భద్రతలో భాగంగా అందరూ పోలీస్ సిబ్బందికి, ఎలక్షన్ కమిషన్ అధికారులకు సహకరించగలరని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గొడవలు పెట్టుకోకూడదని ఆయన గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారి బాలురాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హన్మంత్ షిండే గెలుపు ఖాయం

● బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

బీఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గ అభ్యర్థి, తాజా మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే గెలుపు ఖాయమని లొంగన్ గ్రామ సీనియర్ నాయకుడు సదుపటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా వీవీప్యాట్ యంత్రంను ఉపయోగించే విధానంపైన ఓటర్లకు అవగాహన కల్పించారు. నాల్గవ నంబర్ బటన్‌పైన కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలను పొందుతున్న వారిని ఆలోచించి జాగ్రత్తగా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. మాయగాళ్ల ఉచ్చులో పడి వారి మాటలు నమ్మవద్దని అన్నారు. ఈ సందర్భంగా లొంగన్ గ్రామంలో సీనియర్ నాయకుడు సదుపటేల్ ఆధ్వర్యంలో చిన్నగుల్లా జ్ఞానేశ్వర్, కౌలాస్‌లో సర్పంచ్ గొల్ల హన్మండ్లు, మాదాపూర్‌లో సర్పంచ్ జల్దేవార్ దినేష్, జుక్కల్‌లో సర్పంచ్ బొంపెల్లి రాములు సేట్, రాజుపటేల్, బస్వాపూర్‌లో సర్పంచ్ రవిశంకర్ పటేల్, మథురా తాండాలో సర్పంచ్ చౌహన్ సంజీవ్, ఖండేబల్లూర్‌లో శివరాజ్ దేశాయి, హన్మారెడ్డి, చిన్నఎడ్లిలో సీనియర్ నాయకుడు శివాజీ పటేల్, దోస్పల్లిలో కేశవ్ పటేల్, నాగల్‌గావ్‌లో సర్పంచ్ కపిల్ పటేల్ వీధులలో తిరుగుతూ కరపత్రాలను పంచి కారుగుర్తుకు ఓటేయ్యాలని కోరారు. మేనిఫెస్టోలో పొందుపర్చి ఉన్న రైతుబంధు రూ.16వేలు, గ్యాస్ సిలిండర్ రూ.400కే, ఆసరా పెన్షన్ రూ.5వేలకు పెంపు, సౌభాగ్యలక్ష్మీ రూ.3వేలు తదితర హామీలన్నింటినీ నెరవేర్చుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామస్థాయి, మండలస్థాయి ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నీలా క్యాంపులో గడపగడపకు ప్రచారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా క్యాంప్ గ్రామంలో కిసాన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే రాజు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతుందని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించి తమ జీవితాలను సరిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాశం లక్ష్మి, వరలక్ష్మి, బేగరి గంగాధర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

● ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-సదాశివనగర్



ప్రచారంలో మాట్లాడుతున్న సురేందర్

అభివృద్ధిని చూసి ఓటేయాలని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధిని చూసి ఓటేయాలని ప్రజలను కోరారు. ఆయనకు గ్రామప్రజలు బోనాలు, డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. బి.ఆర్.యస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. దేశంలో ఎక్కడాలేని పథకాలు తెలంగాణలోనే ఉన్నాయని గుర్తు చేశారు. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న ఎన్నికలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ గైని అనసూయ, జడ్పీటీసీ కమిలి నర్సింలు, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మొహినోద్దీన్, గిరిజన నాయకుడు శీనునాయక్, ఎంపీటీసీ ఎడ్ల రేణుక, విండో చైర్మన్‌లు సదాశివరెడ్డి, కమలాకర్‌రావు, నాయకులు అశోక్‌రెడ్డి, ఎడ్ల నర్సింలు, జనార్దన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన పలువురు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎల్లారెడ్డిలో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలకు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. ఐలాపూర్ గ్రామానికి చెందిన మామిడి సాయిలు, చాట సాయిలు, ముక్కిరే చిన్న సాయిలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

బాన్సువాడ బాద్‌షా ఎవరో..?

● హోరాహోరీగా సాగిన ప్రచారాలు

నవతెలంగాణ-వర్ని

బాన్సువాడ నియోజకవర్గంలో పోటాపోటీగా మూడు పార్టీలు ప్రచారం చేశారు. ప్రధాన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రచారంలో తగ్గేదేలే అనేలా ప్రచారం చేపట్టాయి. అయితే ఈ సారి ఎన్నికల్లో బాన్సువాడ బాద్‌షా ఎవరనేది అంతుచిక్కడం లేదు.

అధికార పార్టీకి చెందిన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన హయాంలో పలు పనులు చేపట్టినా.. అన్నీ వర్గాల ప్రజలకు అన్నీ సంక్షేమ పథకాలు అందలేదని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. దీనిని బట్టి.. అనుకూలత ఎంత ఉందో వ్యతిరేకత సైతం అంతే ఉందని పలు వర్గాల ప్రజల నుంచి అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే బాన్సువాడ బాద్‌షా ఎవరనేది మాత్రం డిసెంబర్ 3వరకు వేచి చూడాల్సిందే.

రెంజల్, బోర్గం గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంతో పాటు, బోర్గం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాలలోని గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.సుదర్శన్‌రెడ్డికి అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కవిత, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరారెడ్డి, బూర్గం గ్రామ అధ్యక్షుడు చీరడి రవి, గొజ్జా భూమన్న, సిద్ధ సాయిలు, గాండ్ల పవన్, రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్నికల ప్రచారం

- మూగబోయిన లౌడ్ స్పీకర్లు
- నిశ్శబ్ద వాతావరణం
- ఓటర్లను గాలం వేసేందుకు ముమ్మర ప్రయత్నాలు

నవతెలంగాణ-బోధన్/మద్నూర్/డిచ్‌పల్లి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గత 20 రోజులుగా తీరిక లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాజకీయ పార్టీల అభ్యర్థులు మంగళవారం నాటికి గడువు ముగియడంతో సాయంత్రం 5 గంటలకు ప్రచారం నిలిపివేశారు. ఆయా పార్టీల అభ్యర్థులు మహిళలకు, యువకులకు ప్రతిరోజు ప్రచారానికి తరలించడంతో కాలనీలు సందడిగా మారాయి. మంగళవారం ప్రచార సరళి ముగియడంతో ఎప్పటిలాగే జనం వారి సొంత పనులలో నిమగ్నమయ్యారు.

మూగబోయిన లౌడ్ స్పీకర్లు..

ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయా పార్టీల అభ్యర్థులు ఆటోలు, వ్యాన్‌లు, డీసీఎం వాహనాలకు వారి ప్రచార ఫ్లెక్సీలతో అలంకరించి లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి గ్రామాలలో తిప్పారు. దాంతో కాలనీలు, గ్రామాలు లౌడ్ స్పీకర్ల హెూరుతో మారుమోగాయి. గత 20 రోజులుగా పార్టీల నాయకులు, కార్యకర్తలు తీరిక లేకుండా బిజీ అయ్యారు. ఇక ప్రచార ఘట్టం ముగియడంతో ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో బిజీ అయిపోయారు.

ఓటర్లకు గాలం..

మద్నూర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల ప్రచారాల గడువు ఈనెల 28 సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. ఇక సభలు సమావేశాలు ఉండవు. ఈ నేపథ్యంలో పోటీ చేసే పార్టీల అభ్యర్థులు ఓటర్లను గాలం వేసేందుకు కుల సంఘాల ఓట్లను గంపగుత్తగా ఖరీదులు చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుపుతున్నట్టు చర్చలు జోరుగా వినిపిస్తున్నాయి. ఓటుకు నోటు అమ్ముడుపోకుండా ఎన్నికల సంఘం కుల సంఘాల ఓట్లు ఖరీదు కాకుండా గట్టిగా నిఘా పెట్టేనా అనే చర్చలు జుక్కల్ నియోజకవర్గం ప్రజల్లో వినబడుతున్నాయి.

పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లకు డబ్బు మద్యం పంచడానికి మిగిలిన రెండు రోజులు ఓట్ల కొనుగోళ్ల ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఓటుకు నోటు, మద్యం బాటిళ్ల పంపిణీకి పార్టీల నాయకులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో మద్యం పంపిణీ, డబ్బు పంపిణీ జరగకుండా ఎన్నికల కమిషనర్ మద్యం నిలువలపై ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేసినప్పటికీ అధికారుల కండ్లుగప్పి పార్టీల అభ్యర్థులు మద్యం పంపిణీ కోసం ఈపాటికే భారీగా నిలువలు చేసుకున్నారని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

మహిళలే టార్గెట్..?



డిచ్‌పల్లి : గత కొన్ని రోజులుగా ప్రచారాలతో హెూరెత్తించిన పార్టీలు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం పరిసమాప్తం కావడంతో ఇక మహిళలే టార్గెట్‌గా అంచనాలలో నిమగ్నమైనట్లు సమాచారం. ఇప్పటికే నియోజకవర్గాలలోని ఆయా మండలాలు గ్రామాల్లో డ్వాక్రా గ్రూప్ మహిళ సంఘాలలో ఉన్న సభ్యుల సంఖ్యలో ముందస్తుగా రాజకీయ పార్టీల నాయకులు సేకరించుకొని తమ వద్ద ఉంచుకున్నారు. ఎన్నికలు గురువారం ఉండడంతో ఇదే అదునుగా భావించి మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు పంపకాలు చేపట్టనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలోని ఒక మండలంలో రెండు ప్రధాన పార్టీలకు చెందిన మద్యంను పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి. డ్వాక్రా సంఘాల మహిళలే కాకుండా కుల సంఘాలు, యువజన సంఘాలు ఉండే సభ్యుల సంఖ్యను బట్టి డబ్బులు, మద్యం పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. డబ్బు మార్గం పంపిణీ చేయనిదే ఓటర్లలో పోలింగ్ బూత్‌కు తీసుకొని వెళ్లలేని పరిస్థితి ప్రస్తుతం దాపురించింది.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో డ్వాక్రా సంఘాల మహిళలు 50 వేల పైచిలుకు ఉండడంతో పలు పార్టీల అభ్యర్థులు మహిళలను ప్రసన్నం చేసుకోవడానికి సంఘాల వారీగా ఎంతో కొంత డబ్బులను గుట్టుచప్పుడు కాకుండా ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. రోజూ తిరిగి ఇతరుల కంటపడకుండా గ్రామాలకు వెళ్లి డబ్బులు ముట్టచెప్పే వారికి ముందస్తుగా సమాచారం ఇచ్చి ఒక చోట పిలిపించుకొని డబ్బులను అందజేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఇక సోషల్ మీడియా ప్రచారం

- నిషేధమని ప్రకటించినా.. అందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులు
- ముగిసిన ప్రత్యక్ష ప్రచారం



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బ్యాండ్ మేళా చప్పుడు.. ఎల్‌ఈడి తెరలు.. భారీ సౌండ్ బాక్స్‌లను ఎన్నికల ప్రచారానికి భారీగా వినియోగించినా.. వాటి వినియోగం ఇక తక్కువ కానున్నది. ఎన్నికల ప్రత్యక్ష ప్రచారం ముగిసింది. ఇక సోషల్ మీడియా ప్రచారం ఊపందుకుంది. నవంబర్ 15 నుంచి ముమ్మరంగా ప్రచారం కొనసాగినప్పటికీ, ఎన్నికల నిబంధనల ప్రకారం, ఈ నెల 28న సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడింది. ఓటు వేయడానికి ఇంకా ఒకరోజు సమయం ఉంది. దీంతో ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఏ విధంగా అయినా ప్రచారం కొనసాగించాలనే అలోచనతో ముందస్తు ప్రణాళికలతో ఇక సోషల్ మీడియా ప్రచారం నిర్వహించనున్నారు. వాట్సాప్ పిక్చర్లు, వాట్సాప్ స్టేటస్ వీడియోలను నాయకులు, కార్యకర్తలు వారి వాట్సప్ గ్రూపులలో, వారి వ్యక్తిగత స్టేటస్‌లలో 'మా పార్టీకి ఓటు వేయండి' అంటూ ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. వీటిపైన ప్రభుత్వం ఎంతవరకు చర్యలు తీసుకుంటుందో ఎన్నికల అధికారులకే తెలియాలనే కొందరు ఓటర్లు అంటున్నారు.

ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విట్టర్, టెలిగ్రామ్ ఇలా ఎన్ని రకాల అప్లికేషన్లు ఉంటే, అన్ని రకాల అప్లికేషన్లను రాజకీయ నాయకులు మునుపెన్నడూ వాడనే లేరు. దానికంటే ఎక్కువగా ఇప్పుడు అప్లికేషన్లను వాడేస్తున్నారు. అయితే ఎన్నికల కమిషన్ సోషల్ మీడియాలోనూ ప్రచారం చేయవద్దని ప్రకటించింది. అయినా ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు అందుకు సిద్ధమవుతున్నారు.

ఇదంతా ఒకలా ఉంటే, మనకు ఓటు వేయని అభ్యర్థులను ఏ విధంగా మలుచుకోవాలో అనే అంశాలను కూడా ఫోన్లోనే కొందరితో చర్చించి, ఓటు వేసేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటర్నల్‌గా జరుగుతున్న కార్యక్రమాలు మాత్రం ఎప్పటికప్పుడు ఎక్కడ ఫోటోలు వీడియోలు తీయకుండా ముందస్తుగానే అభ్యర్థులు, అనుచరగణం, నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒకవేళ ఫోటోలు, వీడియోలు తీసి వాటిని ఎక్కడ వైరల్ చేసి మాకు వచ్చే ఓట్లు ఎక్కడ చెదిరిపోతాయోనని ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు కొనసాగుతున్నారు. ఎన్నికలు జరుగుతున్నప్పటికీ ఓటర్లలో ఉన్న అంతర్గతాన్ని ఎవరు పసిగట్టలేకపోతున్నారనే భయం అభ్యర్థుల్లో కొనసాగుతూనే ఉంది. ప్రత్యక్షంగా ప్రచారం నిన్నటిదాకా సాగిన ఎంతవరకు ఓట్లను రాబట్టుకుంటారో... సోషల్ మీడియా ద్వారా సాగిన ప్రచారంతో ఎన్ని ఓట్లను రాబట్టుకుంటారో... అనే అంశాలు ముందు ముందు రాజకీయ నాయకులు తెలుసుకోవాల్సి ఉంది. ఏ విధమైన అవకాశాన్ని వదులుకోకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఏది ఏమైనా ఎంత ప్రచారం నిర్వహించినా.. ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు తమ ఫలితాల కోసం డిసెంబర్ 3వరకు ఉత్కంఠంగా ఎదురుచూడాల్సిందే.

భిక్కనూర్‌లో కర్ణాటక వాహనాలు హల్‌చల్



నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని కంచర్ల, ర్యాగట్లపల్లి గ్రామాలలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన వాహనాలు హల్‌చల్ చేశాయి. వివరాలిలా ఉన్నాయి.. సోమవారం రాత్రి కర్ణాటక రాష్ట్రానికి చెందిన రెండు వాహనాలలో ముగ్గురు వ్యక్తులు భిక్కనూర్ మండలానికి చెందిన ఓటర్ స్లిప్పులు వెంటపెట్టుకొని గ్రామాలలో తిరగడంతో దీనిని గమనించిన బీఆర్ఎస్ పార్టీకి నాయకులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వాహనాలు ఉన్న ప్రాంతానికి చేరుకొని వాహనాలను, వ్యక్తులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామాలలో గుట్టుచప్పుడు కాకుండా కర్ణాటక ప్రాంతానికి చెందిన వ్యక్తులు ఓటర్లను ప్రలోభ పరుస్తూ, గ్రామాల్లో సంచరిస్తూ డబ్బులు పంచే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతానికి చెందిన వాహనాలు తిరగడం వాస్తవమేనని వారి వద్ద ఓటర్ స్లిప్పులు తప్ప ఎలాంటి నగదు దొరకలేదని తెలిపారు.

కామారెడ్డిని సుందరంగా తీర్చిదిద్దుతా

- బీఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగాద సిద్దిరాములు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని, కామారెడ్డి పట్టణ అభివృద్ధికి వచ్చిన నిధులను అభివృద్ధికే వాడతానని బీఎల్ఎఫ్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగాధ సిద్ధిరాములు అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ వివిధ సంఘాలతో కలిసి మాట్లాడారు. కామారెడ్డిలో రోడ్లు, డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని అన్నారు. తాను గెలిస్తే వాటిని సరి చేయిస్తానని చెప్పారు. కార్మికుల సమస్యలను తెలుసుకుంటూ వెంటవెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎవరు ఓడిపోయిన ఎవరు గెలిచినా పెన్షన్లు మాత్రం ఆగవని వాటి గురించి ఎవరూ రంది పెట్టుకోవద్దన్నారు. బీడీ కార్మికుల జీవనభృతి కోసం కొట్లాడింది తామేమని వాటిని ఎవరు వచ్చినా తొలగించే ప్రసక్తి లేదన్నారు. కామారెడ్డికి మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలను తీసుకువచ్చి విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని వివరించారు. ఎక్కడో ఏసీలో ఉండే నాయకులకు కాకుండా మీ తోటి జీవనం గడిపే కార్మిక నాయకుడైన తనను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. తనకు ఎన్నికల కమీషన్ గుర్తించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. గత 30, 35 సంవత్సరాలుగా పేదల కార్మికుల కష్టాలను తెలుసుకొని వారి సమస్యలను తీర్చుకుంటూ వస్తున్నానని, అదే విధంగా ఇక ముందు కూడా వారి సమస్యల పరిష్కార కోసం ముందుంటానన్నారు. బహుజనుల వ్యక్తిగా మీ ముందుకొచ్చానని బహుజన రాజ్య స్థాపన కోసం మనమందరం కలిసి కొట్లాడుదామని వివరించారు. బీఎల్ఎఫ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే మన బహుజనవాదం గెలిచినట్టేనని ఆయన ఈ సందర్భంగా బహుజన వర్గానికి పిలుపునిచ్చారు. ముగ్గురు దొరలతో కార్మిక నాయకునిగా పోరాడుతున్నానని పేదలు, కార్మికులు, కర్షకులు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రచారంలో బీఎల్ఎఫ్, బీఎల్పీ, పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.ఆంజనేయులు, వడ్ల సాయికృష్ణ, బీఎల్ఎఫ్ అభ్యర్థి సతీమణి సిరిగాద సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎల్ఎఫ్ అభ్యర్థి సిద్దిరాములు